




# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

మంగళవారం,
జనవరి 13, 2026

సంపుటి : 10 సంచిక :14 రంగారెడ్డి ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ పేజీలు 8 వెల 4/-


# జిల్లాల జోలికొస్తే రాజకీయ అగ్నిపరీక్ష

## జిల్లాలను ముట్టుకుంటే కాంగ్రెస్ ప్రభుత్వం భస్మమవుతుందన్న కేటీఆర్ హెచ్చరిక



- గద్వాల, వనపర్తి, నారాయణపేటలో ఉద్యమాలు తప్పవని స్పష్టం
- కేసీఆర్ తీసుకొచ్చిన వికేంద్రీకరణను రద్దు చేయొద్దంటూ డిమాండ్
- ప్రజల చెంతకే కలెక్టర్, ఎస్పీలను తీసుకొచ్చిందే నేరమా? అని ప్రశ్న
- పాలమూరుకు వచ్చే ముందు రేవంత్ సమాధానం చెప్పాలంటూ సవాల్

హైదరాబాద్: జిల్లాల పునర్వ్యవస్థీకరణ అంశాన్ని తెరపైకి తెచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి బీఆర్ఎస్ నుంచి తీవ్ర రాజకీయ ప్రతిఘటన ఎదురవుతోంది. జిల్లాల జోలికొస్తే అగ్గిరాజేస్తామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హెచ్చరించారు. ఏ జిల్లాను ముట్టుకున్నా అక్కడ బీఆర్ఎస్ ఉద్యమాలు ఉధృతం అవుతాయని, ఆ మంటల్లో కాంగ్రెస్ ప్రభుత్వం భస్మమవుతుందని ఘాటు వ్యాఖ్యలు చేశారు. జిల్లాల ఏర్పాటును రద్దు చేయాలన్న ఆలోచనలకే కాంగ్రెస్ వెనక్కి తగ్గాలని స్పష్టమైన సందేశం ఇచ్చారు. సోమవారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన బీఆర్ఎస్ సర్పంచుల సన్మాన సభలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. జిల్లాలను రద్దు చేస్తే ప్రజలు ఊరుకుంటారా? అని ప్రశ్నించారు. నారాయణపేట, గద్వాల, వనపర్తి ప్రజలు తమ జిల్లాల గుర్తింపును కోల్పోవడాన్ని అంగీకరిస్తారా? అని నిలదీశారు. కలెక్టర్లు, ఎస్పీలను ప్రజలకు దగ్గర చేయడమే కేసీఆర్ చేసిన నేరమా? అంటూ రేవంత్‌రెడ్డి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం జిల్లాల ఏర్పాటు ద్వారా పాలనను ప్రజల గడపకు తీసుకువచ్చిందని కేటీఆర్ గుర్తు చేశారు. పరిపాలనా వికేంద్రీకరణ వల్ల ప్రజలకు సేవలు సులభంగా అందాయని, అధికారుల చుట్టూ తిరగాల్సిన అవసరం తగ్గిందని చెప్పారు. అలాంటి వ్యవస్థను రద్దు చేస్తామంటూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించడం ప్రజలపై చేసిన అన్యాయమని విమర్శించారు. ఇలాంటి నిర్ణయాలను చూస్తూ ఊరుకోవాలా? అని ప్రశ్నిస్తూ పార్టీ శ్రేణులను ఉద్యమానికి సిద్ధం చేశారు. ఏ జిల్లాను ముట్టుకున్నా అక్కడే పోరాటాలకు శ్రీకారం చుడతామని కేటీఆర్ హెచ్చరించారు. గద్వాల అయినా, వనపర్తి అయినా, నారాయణపేట అయినా జిల్లాల గుర్తింపుపై దాడి జరిగితే బీఆర్ఎస్ అగ్గిపుట్టిస్తుందని స్పష్టం చేశారు. ఈ ఉద్యమం కేవలం రాజకీయ పార్టీ పరిమితుల్లో ఉండదని, ప్రజలంతా రోడ్లపైకి వచ్చేలా

(మిగతా 2వ పేజీలో)

# జిల్లాలకు కొత్త దిశ

**మండలాలు-డివిజన్లపై శాస్త్రీయ పునర్వ్యవస్థీకరణకు ప్రభుత్వ సన్నాహాలు**

- ప్రజాభీష్టం మేరకు పరిపాలనా హద్దుల పునర్ నిర్మాణం
- రాజకీయ కోణంతో చేసిన విభజనల వల్ల పెరిగిన ఇబ్బందులు
- బడ్జెట్ సమావేశాల్లో సమగ్ర చర్చకు సీఎం సంకల్పం
- కమిషన్ ఏర్పాటు చేసి నివేదిక ఆధారంగా నిర్ణయాలు
- ఉద్యోగులకు డీఏతో పాటు సంక్షేమంపై తీపి కబురు



హైదరాబాద్: రాష్ట్రంలోని జిల్లాలు, రెవెన్యూ డివిజన్లు, మండలాల పునర్వ్యవస్థీకరణ అనివార్యమని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. గత ప్రభుత్వం శాస్త్రీయ ప్రమాణాలను పక్కన పెట్టి రాజకీయ కోణంలో మాత్రమే కొత్త జిల్లాలు, మండలాలను ఏర్పాటు చేయడం వల్ల ప్రజలు, ఉద్యోగులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వ్యాఖ్యానించారు. ప్రజల అభీష్టం, పరిపాలనా సౌలభ్యం ప్రధానంగా తీసుకుని హేతుబద్ధీకరణ చేయాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు. సోమవారం సచివాలయంలో తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం (టీజీవో) డైరీ ఆవిష్కరణ సందర్భంగా ముఖ్యమంత్రి ఈ అంశాలపై విస్తృతంగా మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో జిల్లాలు, మండలాల విభజన అడ్డగోలుగా జరిగిందని సీఎం విమర్శించారు. ఒక జిల్లాలో ఒకే ఒక అసెంబ్లీ నియోజకవర్గం ఉంటే, మరో జిల్లాలో పద్నాలుగు నియోజకవర్గాలు ఉండటం వంటి అసమానతలు పరిపాలనను దెబ్బతీశాయని అన్నారు. మండలాలు, రెవెన్యూ డివిజన్ల ఏర్పాటు కూడా ఇదే రీతిలో రాజకీయ అవసరాలకు అనుగుణంగా జరిగిందని పేర్కొన్నారు. ఒక నాయకుడు తనకు నచ్చిన మూడు లేదా నాలుగు గ్రామాలతో

(మిగతా 2వ పేజీలో)



# మన జెన్–జెడ్‌లో ఎంతో సృజనాత్మకత నిండి ఉంది

- 'వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్' ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న ప్రధానమంత్రి
- వివేకానందుడి జీవితం, బోధనల నుంచి స్ఫూర్తితో ఈ వేదికను ప్రారంభించినట్లు వెల్లడి
- యువత కోసం కేంద్ర ప్రభుత్వం అనేక పథకాలు ప్రవేశపెట్టిందని వెల్లడి

2లో

# ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ..



- 2002 నాటి ఓటర్ల జాబితా డిజిటలైజేషన్ ప్రక్రియలో లోపాలు చోటు చేసుకున్నాయని ఆరోపణ
- నిజమైన ఓటర్లు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్న మమతా బెనర్జీ
- ఎస్ఐఆర్ ప్రారంభమైనప్పటి నుంచి ఈసీకి ఇది ఐదో లేఖ

2లో

# గ్రోక్ ను బ్లాక్ చేసిన రెండు దేశాలు

- గ్రోక్ సాయంతో డీప్ ఫేక్ చిత్రాలు సృష్టిస్తున్నారనే ఆరోపణలు
- గ్రోక్ పై ఇండొనేషియా, మలేషియా తాత్కాలిక నిషేధం
- మహిళలు, పిల్లలను లక్ష్యంగా చేసుకుని అభ్యంతరకరమైన కంటెంట్ తయారవుతోందని ఆందోళన



# అమరావతిపై కొందరు అనవసర వివాదాలు సృష్టిస్తున్నారు

- అమరావతిపై రాద్ధాంతాలు వద్దన్న వెంకయ్యనాయుడు
- రాష్ట్రం విడిపోయిన తర్వాత ఏపీకి రాజధాని లేకుండా పోయిందని ఆవేదన
- అమరావతి పెద్ద నగరంగా మారనుందని వ్యాఖ్య

2లో

# యువత దుర్భర పరిస్థితులు చూస్తుంటే బాధగా ఉంది: జగన్

- నేడు జాతీయ యువజన దినోత్సవం (స్వామి వివేకానంద జయంతి)
- కూటమి ప్రభుత్వంపై విమర్శలు గుప్పించిన జగన్
- ఈ ప్రభుత్వంలో యువత భవిష్యత్తు ప్రమాదంలో పడుతోందని వ్యాఖ్య

# ప్రభుత్వ పెద్దలు, ఐఏఎస్ అధికారులపై ప్రచారం సరికాదు

- ప్రచారాన్ని తీవ్రంగా ఖండించిన మంత్రి శ్రీధర్ బాబు
- నిష్పక్షపాతంగా పనిచేస్తున్న అధికారులపై తప్పుడు ప్రచారం సరికాదన్న మంత్రి
- రాజకీయ వైరుధ్యాలు ఉంటే రాజకీయంగానే ఎదుర్కోవాలన్న మంత్రి

ప్రభుత్వంలోని పెద్దలు, ఐఏఎస్ అధికారులపై కొన్ని రోజుల కిందట మీడియాలో జరిగిన ప్రచారం సరికాదని తెలంగాణ రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. ఈ ప్రచారాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ప్రభుత్వంలో నిష్పక్షపాతంగా పనిచేస్తున్న అధికారులపై తప్పుడు ప్రచారం చేయడం సరికాదని మంత్రి మీడియాతో



2లో



# తెలంగాణ సర్కారుకు షాక్ ఇచ్చిన సుప్రీంకోర్టు

- పోలవరం-నల్లమల్ల సాగర్ ప్రాజెక్ట్‌పై సుప్రీం తీర్పు
- తెలంగాణ ప్రభుత్వ పిటిషన్ విచారణకు అర్హత లేదన్న సుప్రీం
- పిటిషన్ ఉపసంహరించుకున్న తెలంగాణ ప్రభుత్వం

పోలవరం-నల్లమల్ల సాగర్ ప్రాజెక్ట్‌పై సుప్రీంకోర్టు సంచలన తీర్పును వెలువరించింది. ఈ ప్రాజెక్ట్‌పై తెలంగాణ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్ విచారణకు అర్హత లేదని సుప్రీం స్పష్టం చేసింది. తెలంగాణ తరపున సీనియర్ లాయర్ అభిషేక్ మను సింఘ్వీ వాదనలు వినిపించారు. పోలవరం ప్రాజెక్టును నల్లమల్ల సాగర్‌తో లింక్ చేయడం వల్ల తెలంగాణకు నష్టమని, గోదావరి నీటి కేటాయింపులు ఉల్లంఘన అవుతున్నాయని కోర్టుకు ఆయన వివరించారు.

# విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో మాల్ పట్టణ కేంద్రంలో స్వామి వివేకానంద విగ్రహావిష్కరణ

**దేశ ఔన్నత్యాన్ని చాటిన మహనీయుడు వివేకానంద: మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్**







మాల్ యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : మాల్ పట్టణ కేంద్రంలో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా మెదక్ పార్లమెంటు సభ్యుడు రఘునందన్ చేతుల మీదుగా స్వామి వివేకానంద విగ్రహా ఆవిష్కరణ జరిగింది, ఈ సందర్భంగా ఎంపీ రఘు నందన్ రావు మాట్లాడుతూ దేశ ఔన్నత్యాన్ని చాటిన మహనీయుడు వివేకానంద స్వామి అని అన్నారు, భారతదేశాన్ని జాగృతం చేయడమే కాకుండా అమెరికా ఇంగ్లాండ్లో యోగా వేదాంత శాస్త్రాలములను ఉపన్యాసంలో ద్వారా పరిచయము చేసిన ఖ్యాతి అతని కుంది అన్నారు, ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వర్షిత్ రెడ్డి, గ్రామ సర్పంచ్ కాసగోడి వెంకటయ్య, విశ్వహిందూ పరిషత్ మాల్ మర్రిగూడ ప్రఖండ అధ్యక్షులు సందుపట్ల రాజేష్ సాగర్, బాలరాజ్, ప్రముఖ రియాల్టర్ సందుపట్ల రామ్ సాగర్, సందుపట్ల లక్ష్మణ్ సాగర్, పర్వతాలు, వేణు ,వినీత్ రాము సాగర్, బాల ప్రసాద్, మట్ట జంగయ్య తదితరులు స్వామి వివేకానంద విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు





## సంస్థాన్‌లో ఘనంగా స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలు

**మాదక ద్రవ్య రహిత సురక్షితమైన సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ నడుం బిగించాలి - వివేకానంద యువకేంద్ర అధ్యక్షులు రాపర్తి వెంకటేష్ గౌడ్**

**గ్రామాలలో నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులు డ్రగ్స్ మహమ్మరని తరిమివేయాలి.!**

**మాదకద్రవ్యాల రహిత సమాజం కోసం అందరూ కృషి చేయాలి.!**

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో స్వామి వివేకానంద యువ కేంద్ర ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు, స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వివేకానంద యువ కేంద్ర అధ్యక్షులు, ప్రముఖ న్యాయవాది రాపర్తి వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులు గ్రామంలో కోతుల బెడదను నివారించడానికి కృషి చేయడం అశ్శనీయమని అన్నారు, కానీ గ్రామంలో యువత మత్తుతో చిత్తవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు, గ్రామాలలోకి గంజాయి, డ్రగ్స్ లాంటి మత్తు పదార్థాలను రాకుండా నూతనంగా ఎన్నికైన గ్రామ ప్రజాప్రతినిధులు లక్ష్యంగా చేసుకోవాలని తెలిపారు, మత్తు పదార్థాలను నివారించడానికి స్థానిక పోలీస్ లను, యువజన సంఘాల నాయకులను, యువకులను ఏకం చేసి మాదకద్రవ్యాల రహిత సమాజం కోసం కృషి చేయాలని పిలుపునిస్తూ, గ్రామాలలో నూతనంగా ఎన్నికైన ప్రజా ప్రతినిధులను ఘనంగా సన్మానించి ఈ విషయాన్ని స్పష్టంగా తెలిపారు. వివేకానంద యువ కేంద్ర అధ్యక్షులు, ప్రముఖ హైకోర్టు న్యాయవాది రాపర్తి వెంకటేష్ గౌడ్ ఈ కార్యక్రమంలో వివేకానంద యువ కేంద్ర సభ్యులు నూతనంగా ఎన్నికైన గ్రామ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

**అఖిల భారత పద్మశాలి సంఘం రాజకీయ విభాగం అధ్యక్షులు బొల్లా శివశంకర్ నేతృత్వంలో**

# నారాయణగూడ పద్మశాలి భవన్ లో మెగా జాబ్‌మేళా!

**800 మంది నిరుద్యోగ యువత హాజరు.. 100 మందికి ఉద్యోగ అవకాశాలు.!**





యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : నారాయణగూడా పద్మశాలి భవన్, రాజ్‌మొహల్లా లో అఖిల భారత పద్మశాలి సంఘం, నేతన్న యాత్ర కమిటీ మరియు అఖిల భారత పద్మశాలి సంఘం రాజకీయ విభాగం ఆధ్వర్యంలో,బొల్లా శివశంకర్ గారి నేతృత్వంలో మరియు ప్రధాన కార్యదర్శి డాక్టర్ సమతా ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా విజయవంతంగా నిర్వహించబడింది. ఈ జాబ్ మేళాకు సుమారు 800 మంది నిరుద్యోగ యువత హాజరయ్యారు. ఈ జాబ్ మేళాలో టెక్ మహీంద్రా, జెన్‌ప్యాక్ట్ వంటి సాఫ్ట్‌వేర్ కంపెనీలు, బ్యాంకులు, ప్రముఖ ఔషధ కంపెనీలు, నగరంలోని ప్రముఖ ఆసుపత్రులు మరియు వివిధ రంగాలకు చెందిన సుమారు 50 కంపెనీలు పాల్గొని ఉద్యోగ ఎంపికలు నిర్వహించాయి. ఈ సందర్భంగా బొల్లా శివశంకర్ త్వరలోనే తెలంగాణలోని అన్ని జిల్లా కేంద్రాల్లో, మహారాష్ట్రలో సోలాపూర్, అలాగే ఆంధ్రప్రదేశ్‌లో విశాఖపట్నం, విజయవాడ, తిరుపతి పట్టణాలలో కూడా ఇలాంటి జాబ్ మేళాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ జాబ్ మేళాలో సుమారు 100 మంది అభ్యర్థులు ఉద్యోగాలకు ఎంపికయ్యారు వారి తల్లితండ్రులు చల్ల సంతోషం తెలియజేశారు, ఈ కార్యక్రమానికి కందగట్ల స్వామి (అఖిల భారత పద్మశాలి సంఘం జాతీయ అధ్యక్షులు) గడ్డం జగన్నాథం, గుండు ప్రభాకర్, వానపల్లి వెంకటరావు, కొక్కుల దేవేందర్,వనం విశ్వనాథం,చిల్వేరుపురుషోత్తం,తిలక్,జైరాజు,కటకం రాముమహిళా ప్రముఖులు వనందుష్యంతుల ,పొరండ్ల శారద,నేతన్న యాత్ర టీమ్ సభ్యులు అరుణ పి,సంతోషి కొండబట్టిని,అమరావతి,కీర్తన,రేఖ ,స్వప్న ఈ కార్యక్రమంలో పాల్గొన్న అందరూ దీనిని విజయవంతంగా నిర్వహించడంలో విశేషంగా సహకరించారు



## మహిళ నిరక్షరాస్యత ఉల్లాస్ కార్యక్రమం ద్వారా మహిళలను విద్యావంతులుగా చేయాలి

మిర్యాలగూడ జనవరి 12:-( వార్త మిర్రర్) : రాష్ట్రంలో నిరక్ష్యరాస్య మహిళల కోసం ఉల్లాస్ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ నల్లగొండ జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాస్ అన్నారు. సోమవారం మిర్యాలగూడ మున్సిపాలిటీ మీటింగ్ హాలులో ఉల్లాస్ కార్యక్రమం కింద రిసోర్స్ పర్సన్స్, ఓబిల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నల్లగొండ జిల్లాలో మొత్తం 61 వేలమంది చదువురాని మహిళలను గుర్తించామని తెలిపారు. ఇప్పుడు రిసోర్స్ పర్సన్స్ వారి పరిధిలో పదిమంది వాలంటీర్ టీచర్లను గుర్తించి ఒక్కొక్క టీచర్ పదిమంది చదువురాని వారికి ఆ టీచర్లు చదువు నేర్పాలని తెలిపారు. అదేవిధంగా ఫార్మెట్ నింపేటప్పుడు ఆధార్ కార్డు కాకుండా వేరే ఏ ఇతర గుర్తింపు కార్డులైన అందులో ఫిలప్ చేసి ఉల్లాస్ యాప్ ను డౌన్లోడ్ చేసుకొని చదువు రాని వారికి చదువు చెప్పాలని తెలియజేశారు. చివరగా మెప్మా రిసోర్స్ పర్సన్స్, ఎస్ఎల్ఎఫ్ ఓబి మెంబర్స్ మెప్మా పీడీని సన్మానించారు. సమావేశంలో మున్సిపల్ మేనేజర్, రెవిన్యూ ఆఫీసర్ జి.జ్ఞానేశ్వరి, వయోజన విద్య డిప్యూటీ డైరెక్టర్ మమత, శ్రీనాథ్, మెప్మా డీఎంసీ శివాజీ, మాస్టర్ ట్రైనర్ బాలునాయక్, మెప్మా టిఎంసి బక్కయ్య కమ్యూనిటీ ఆర్గనైజర్లు శ్రీనివాస్ , వెంకటేశ్వర్లు, సతీషు, రిసోర్స్ పర్సన్స్, ఎస్-ఎల్ఎఫ్ ఓబీలు చంద్రకళ, సోమిదేవి పాల్గొన్నారు.

## ఘనంగా పిజెఆర్ జయంతి వేడుకలు



శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : మాజీ మంత్రి పీ జే ఆర్ జయంతి వేడుకల సందర్భంగా చందా నగర్ లోని పీ జె ఆర్ విగ్రహం వద్ద శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వి. జగదీశ్వర్ గౌడ్, ఎంబిసి చైర్మెన్ జెరిపేటి జైపాల్ లు ఆయన విగ్రహం కి పూలమాల వేసి ఘనంగా జయంతి వేడుకలను నిర్వహించారు. పేదల పక్షపాతి గా సహాసో పే పోరాటాలు చేసి ప్రభుత్వం కీ వారి సమస్యల ను వివరించి ప్రభుత్వం నుండి వారికి సహాయ సహకారాలు అందించిన కార్మిక నేత , మంత్రి పీజేఆర్ అని పేదలకి గృహ వసతి కల్పించడం, ఇళ్ళ పట్టాలు ఇప్పించడం లో విశిష్ట సేవలను స్మరించుకుంటూ ఆయనకి జన్మ దిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్ గౌడ్, రామ కృష్ణ, శంకర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా పి జె ఆర్ జయంతి వేడుకలు

మాదాపూర్ వార్త మిర్రర్ : మాజీ మంత్రి పీ జే ఆర్ జయంతి వేడుకల సందర్భంగా మాదాపూర్ లో నీ అయ్యప్ప సొసైటీ లేబర్ అడ్డా వద్ద నూకల ప్రేమ్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో పీ జె ఆర్ విగ్రహం కి పూలమాల వేసి ఘనంగా జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..పేదల పక్షపాతి గా సహాసో పే పోరాటాలు చేసి ప్రభుత్వం కీ వారి సమస్యల ను వివరించి ప్రభుత్వం నుండి వారికి సహాయ సహకారాలు అందించిన కార్మిక నేత , మంత్రి పీజేఆర్ అని పేదలకి గృహ వసతి కల్పించడం, ఇళ్ళ పట్టాలు ఇప్పించడం లో విశిష్ట సేవలను స్మరించుకుంటూ ఆయనకి జన్మ దిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో అశోక్,బాల్ రాజు , రాజవెల్లి, జెగన్, జలవేంకటేష్, సుధాకర్, సర్దార్,విజయ్ , రాము స్వామి , ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.



## స్వామి వివేకానంద ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలి: కిషోర్ యాదవ్, బ్రహ్మాజీ

సికింద్రాబాద్, జనవరి 12 (వార్త మిర్రర్): స్వామి వివేకానంద జయంతి వేడుకలను సికింద్రాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం లాలాపేట్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కిషోర్ యాదవ్, బ్రహ్మాజీ ముఖ్య అతిథులుగా హాజరై లాలాపేట్‌లోని స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, స్వామి వివేకానంద ఆశయాలు, ఆలోచనలు యువతకు మార్గదర్శకమని అన్నారు. ఆయన చూపిన బాటలో నడుచుకుంటూ యువత తమ లక్ష్యాలను సాధించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమాజ అభివృద్ధిలో యువత కీలక పాత్ర పోషించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.యువత నైపుణ్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తి స్థాయిలో సహకారం అందిస్తోందని, ఈ అవకాశాలను యువకులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఈ.ఎస్. రవి, రఘుగౌడ్, అన్వర్, శివలాల్, ప్రసాద్, రాజు, విశాల్ తదితరులు పాల్గొన్నారు.

# వెంకటట్ తండాలో గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే బాలునాయక్



దేవరకొండ జనవరి 12 వార్త మిర్రర్ : దేవరకొండ మండలంలోని వెంకట్ తండాలో ఎమ్ జిఎన్ఆర్ఈజి ఎస్ నిధుల నుండి మంజూరైన 20లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రజా ప్రతినిధులు,గ్రామ సర్పంచ్ ,వార్డు సభ్యులతో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలునాయక్ గ్రామ పంచాయతీలను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసినప్పుడే రాష్ట్రం, దేశం అభివృద్ధి జరుగుతుందన్నారు.గ్రామాల అభివృద్ధికి పాటు పడుతా అని, ప్రతి గ్రామంలో బడి,గుడి అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తానని పేర్కొన్నారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపడతాయని, ప్రజలకు మెరుగైన సేవలు అందుతాయని ఎమ్మెల్యే తెలిపారు.కొత్తగా ఎన్నికైన వార్డు సభ్యులకు శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. అనంతరం విద్యుత్ అధికారులు ఏర్పాటు చేసిన ప్రజా పాలన - ప్రజా బాట కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నేనావత్ భీముడు, విద్యుత్ డీఈ బాల్య నాయక్, ఏడిఈ సైదులు, ఏ ఈ రాజేష్, లైన్మన్ శ్రీను, మాజీ ఎంపీపీ జాని యాదవ్, మాజీ పీఏసి ఎస్ చైర్మన్ వేణుధర్ రెడ్డి, సర్పంచుల సంఘం మండల ఫోరం అధ్యక్షులు కొర్ర రాంసింగ్ నాయక్, సర్పంచులు కవిత లచ్చిరాం నాయక్, కుమార్ నాయక్, రమేష్, శ్రీను నాయక్,ఉప సర్పంచ్ బంగారి రాందాస్, పంచాయతీ కార్యదర్శి రాందాస్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఆర్థిక సాయం అందజేసిన ఆటో ట్రాలీ యూనియన్

సంస్థాన్ నారాయణపూర్ జనవరి 12( వార్త మిర్రర్)

యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో శ్రీ చెన్నగిరి లక్ష్మీనరసింహస్వామి ఆటో ట్రాలీ అసోసియేషన్ ఆధ్వర్యంలో తోటి ఆటో కార్మికుడు కోర్ర నాను కుమారుడు కోర్ర ఓం గణేష్ ఆసుపత్రి ఖర్చులకోసం శ్రీ చెన్న గిరి లక్ష్మీ నరసింహ స్వామి ఆటో ట్రాలీ అసోసియేషన్ కలిసి 10,000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో గౌరవ ఆధ్యక్షులు జనగాం అంజయ్య, అధ్యక్షులు వడ్డేపల్లి రాములు, ఉపాధ్యక్షులు చిలివేరు నరసింహ, చింతకింది వీరయ్య,చెదురువెల్లి యాదగిరి,కోశాధికారి చింతకింది నరసింహ,ఎస్కే గౌస్ పాషా,దుర్గం అశోక్,కొన్ రెడ్డి నర్సింహ తదితరులు పాల్గొన్నారు




## యువకాంగ్రెస్ కార్యవర్గ సమావేశం నిర్వహణ....

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ :

శేరిలింగంపల్లి యువకాంగ్రెస్ కార్యవర్గ సమావేశం నిర్వహణ శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని 106వ డివిజన్ యువకాంగ్రెస్ కార్యవర్గ సమావేశం ఘనంగా జరిగింది. ఈ సమావేశంలో యువకాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. సమావేశంలో పార్టీ బలోపేతం, సభ్యత్వ విస్తరణ, యువత సమస్యలు, స్థానిక ప్రజలకు సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాలపై నాయకులు చర్చించారు. యువతను రాజకీయాల్లో చురుకుగా పాల్గొనాలని, ప్రజల సమస్యలు తెలుసుకొని పార్టీ ఆలోచనలు ఇంటింటికి చేరేలా కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు.ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, రాబోయే కార్యక్రమాలపై కూడా సమావేశంలో వివరమైన చర్చ జరిగింది. కార్యక్రమం ముగింపులో నాయకులు ఐక్యతతో పనిచేస్తామని, యువత శక్తిని ప్రజాసేవకు వినియోగించుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమం లో బడే సంజయ్ రంగారెడ్డి డిస్ట్రిక్ట్ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్,శేరిలింగంపల్లి ఇంచార్జి , జకేర్,అసెంబ్లీ ప్రెసిడెంట్ , మోసిన్ డిస్ట్రిక్ట్ వైస్ ప్రెసిడెంట్ , కే. మహేందర్ డివిజన్ ప్రెసిడెంట్, తదితరులు పాలుగోన్నారు.



## సూర్యోదయ కాలనీలో సెలబ్రిటీ స్టైత్
## కొత్త జిమ్ ను ప్రారంభించిన జెక్కిడి ప్రభాకర్ రెడ్డి

ఎల్బీనగర్ 12 జనవరి మన్సూరాబాద్ డివిజన్ సూర్యోదయ కాలనీ లో నూతనంగా ఏర్పాటు చేసిన సెలబ్రటి స్ట్రైత్ జిమ్ ను టిపిసిసి ప్రతినిధి జక్కిడి ప్రభాకర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా జక్కిడి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూనేటి యువత ప్రభుత్వం మీద ఆధార పడకుండ స్వయం ఉపాధి మార్గాన్ని ఎంచుకోవడం అభినదనీయం అన్నారు. నేటి యంత్రిక జీవితం లో ప్రజా ఆరోగ్యం సంక్షేమ విషయంలో జిమ్ లు ప్రధాన పాత్ర పోషిస్తున్నాయని, వినియోగ దారులకు నాణ్య మైన సేవలు అందిచలని కోరారు. జిమ్ ఏర్పాటు చేసిన నిర్వాహకులను ఈ సందర్భంగా అభినదించారు.ఈ కార్యక్రమంలో సెలబ్రటి స్ట్రై త్ జిమ్ నిర్వాహకులు, యువజన కాంగ్రెస్ నాయకులు జక్కిడి సత్యతేజ్ రెడ్డి, కాంగ్రెస్ కార్యకర్తలు శ్యామల్ రెడ్డి, రాజ శేఖర్ రెడ్డి, బాలరాజు, గంట శ్రవణ్,, జానీ, జకీర్ తదితరులు పాల్గొన్నారు.



### సూర్యోదయ కాలనీలో ముగ్గుల పోటీలు

### విజేతలకు బహుమతులను అందజేసిన జక్కిడి ప్రసన్న ప్రభాకర్ రెడ్డి, సత్య తేజ రెడ్డి

ఎల్బీనగర్,12 జనవరిసంక్రాంతి పండుగ సందర్భంగా ఎల్. బి నగర్ నియోజకవర్గం మన్సూరాబాద్ డివిజన్ సూర్యోదయ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ ముగ్గులో పోటీలను ఏర్పాటు చేశారు. సందర్భంగా ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీలలో టిపిసిసి ప్రతినిధి జక్కిడి ప్రసన్న – ప్రభాకర్ రెడ్డి, జక్కిడి సత్య తేజ రెడ్డిలు పాల్గొని గెలుపొందిన మహిళ మణులకుప్రధమ బహుమతి 5000, ద్వితీయ బహుమతి 3000, తృతీయ బహుమతి 2000/– మరియు పోటిలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి బహుమతులు ప్రధానం చేశారు. కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ వారిని టిపిసిసి ప్రతినిధి జక్కిడి ప్రసన్న – ప్రభాకర్ రెడ్డి, జక్కిడి సత్య తేజ రెడ్డి లు అభినందించారు.ఈ కార్యక్రమంలో కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు నర్సిరెడ్డి, మదర్ డైరీ చైర్మన్ మందాడి ప్రభాకర్ రెడ్డి , కాలనీ ఉపాధ్యక్షులు నరసింహ రావు, శ్రీనివాస్ రెడ్డి, రాజయ్య , మధుసూదన్, కృష్ణ , రఘు, స్వప్న రెడ్డి,మరియు కాలనీ అసోసియేషన్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శిల్పారామం లో ప్రారంభమైన సంక్రాంతి సంబరాలు....

మాదాపూర్ వార్త మిర్రర్ : శిల్పారామం మాదాపూర్ సంక్రాంతి సంబరాలు ఈరోజు ప్రారంభమవుతున్నాయి. గంగిరెద్దులు, హరిదాసుల, బుడబుక్కల, జంగమదేవరులు పిట్టలదొర మొదలైన జానపద కళాకారులూ సందర్శకులకు నాలుగు రోజులు అందుబాటులో ఉంటారు. ప్రతి రోజు సాంస్కృతిక కార్యక్రమాలు సాయంత్రం యంపీ థియేటర్ లో ఏర్పాటు చేయడం జరిగాయి . 13వ తేదీ జనవరి రోజున శ్రీ కళాకృష్ణ బృందం "స్వర నర్తనం", 14 జనవరి రోజున బోగి పండుగ పురస్కరించుకొని పదకొండు సంవత్సలు లోపు చిన్న పిల్లలకి "బోగి పళ్ళ " ఉత్సవం నిర్వహించడం జరుగుతుంది. ఆసక్తి గల వారు పిల్లలను తీసుకొచ్చి బోగి పళ్ళ ఉత్సవం లో పాల్గొనవచ్చు . శ్రీమతి తాడేపల్లి సుబ్బలక్ష్మి బృందం భోగి , సంక్రాంతి పాటలు ఆలపిస్తారు, శ్రీమతి రేణుక ప్రభాకర్ బృందం "గోదా కళ్యాణం" నృత్య రూపకం, "పాతాళ భైరవి" సురభి నాటకం, 15వ తేదీ జనవరి రోజున కుమారి ఆశ్రిత షిండే బృందం "గోదా కళ్యాణం" శ్రీ ఒగ్గు ప్రవీణ్ బృందం కూచిపూడి నృత్య ప్రదర్శన, 16 జనవరి రోజున శ్రీమతి గౌతమీ బృందం "గోదా కళ్యాణం" నృత్య రూపకం ప్రదర్శనలు ఏర్పాటు చేయడం జరిగాయి. సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా సోమవారం ఆస్ట్రేలియా నుండి విచ్చేసిన భరతనాట్య కళాకారిణి కుమారి సిమ్రాన్ నాగరాజ నృత్య ప్రదర్శన మరియు బెంగళూరు నుండి విచ్చేసిన విద్వాన్ డాక్టర్ సాగర్ బృందం భరతనాట్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. పుష్పాంజలి, నారాయణతేయ్ నమో నమో, బ్రహ్మమొక్కటే, శ్రీరామ నీ నామ ,



వేంకటాచల నిలయే , తిరుప్పావై, మొదలైన అంశాలను ప్రదర్శించి మెప్పించారు.

# జోనల్ కార్యాలయంలో సమీక్ష సమావేశం...

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : శానిటేషన్ రివ్యూ మీటింగ్ శేరిలింగంపలి జోన్ మీటింగ్ హాల్ లో జోనల్ కమిషనర్ హేమంత్ ఐఏఎస్ అధ్యక్షతన జరిగింది.ప్రధాన రహదారులతో పాటు కాలనీలలో అంతర్గత రహదారులు సైతం పరిశుభ్రతకు నెలవుగా నిలవాలని శేరిలింగంపల్లి జోనల్ కమీషనర్ హేమంత్ ఐఏఎస్ పేర్కొన్నారు. ముక్కు మూసుకోవాల్సిన పరిస్థితుల నుంచి ముక్కున వేలేసుకునేంత శుభ్రంగా అందంగా రహదారులను తీర్చిదిద్దాలని ఇందుకు క్షేత్రస్థాయిలో చేపట్టే పారిశుద్ధ్య చర్యలే అత్యంత ప్రధానమన్నారు. శేరిలింగంపల్లి జోన్ పరిధిలో ప్రధానంగా పరిశుభ్రత చర్యలను ఏలా చేయాలో సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐటీ పరిశ్రమలకు శేరిలింగంపల్లి జోన్ వేదికగా ఉన్నందున ఆ స్థాయిలోనే రహదారుల నిర్వహణ జరగాలని, క్షేత్రస్థాయి సిబ్బంది చేపట్టే చర్యలే ఇందుకు ప్రధానమన్నారు. స్వీపింగ్ అనంతరం వెంటనే చెత్త కుప్పలు తొలగించాలని, ఫ్లై ఓవర్లపై మట్టి ఇసుక ఇతర వ్యర్థాలు లేకుండా పరిశుభ్రంగా తీర్చిదిద్దాలని జడ్సీ ఆదేశించారు. డీసీ స్థాయి నుంచి కింది స్థాయి వరకు అధికారులు క్షేత్రస్థాయిలో పారిశుద్ధ్య పనులను పకడ్బందీగా పర్యవేక్షించాలని, లోటు పాట్లను సవరించుకుంటూ చక్కని పరిసరాలు నెలకొనేలా చూడాలన్నారు.ప్రతి షాపు మరియు కమర్షియల్ ఏరియా దుకాణాలలో



డస్ట్ బిన్ ఏర్పాటు చేయాలి దానికి గాను ఈ నెల 15 తారీకు ఆఖరి రోజు గా పరిగణించారులేనిచో పెనాల్టీ పడుతుంది అని ప్రతి దుకాణం కి తెలియచేయమని చెప్పారు.ఈ సమావేశంలో ఆల్ డిప్యూటీ కమిషనరులు, ప్రశాంతి, శశిరేఖ, సురేష్, కృష్ణ, ప్రదీప్ ఆల్ డీ.ఈ. ఎస్ డబుల్యూ ఎమ్ ఎస్ , ఎస్ఆర్,పీ,ఎస్ ఎఫ్ ఏ ఎస్ రాంకీ సిబ్బంది ఉన్నారు.

# ప్రీమియర్ లీగ్--2026 ప్రారంభించిన ఎస్ఐ జగన్

సంస్థాన్ నారాయణపూర్ జనవరి 12( వార్త మిర్రర్) నారాయణపూర్ మండలం లోని గుడిమల్కాపురం ప్రీమియర్ లీగ్--2026 క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమం గుడిమల్కాపురం గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సంస్థాన్ నారాయణపురం ఎస్ఐ జగన్ హాజరై క్రీడాకారులను ఉత్సాహపరిచారు. రిబ్బన్ కట్ చేసి క్రీడాకారులని పరిచయం చేసుకోవడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్ఐ జగన్ మాట్లాడుతూ యువత క్రీడల వైపు మొగ్గుచూపి శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణను అలవర్చుకోవాలని సూచించారు. ఇలాంటి గ్రామీణ స్థాయి క్రీడా పోటీలు యువ ప్రతిభను వెలికితీసేందుకు దోహదపడతాయని అన్నారు.అదే సందర్భంలో స్వామి వివేకానంద జయంతి కార్యక్రమంను కూడా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వివేకానందుల చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆయన యువతకు ఇచ్చిన సందేశాలు, దేశ నిర్మాణంలో యువత పాత్రపై వక్తలు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మన్నె శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ముద్దంగుల నరసింహ, సంస్థాన్ నారాయణపూర్ సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి, మాజీ ఎంపీపీ ఉమా ప్రేమ్చందర్ రెడ్డి, టీచర్ నరసింహ , గుడిమల్కాపూర్ ఉప సర్పంచ్ సైదులు , టిఆర్ఎస్ పార్టీ నాయకులు మన్నె ఇంద్రసేనారెడ్డి, టిఆర్ఎస్ పార్టీ నాయకులు బోయశ్రీ రాములు, బీసీ యువజన సంఘం



మునుగోడు నియోజకవర్గ అధ్యక్షుల వీరమళ్ళ కార్తీక్, టిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం నాయకులు తరుణ్, పల్లగట్టు తండా మాజీ సర్పంచ్ కిషన్ నాయక్, ఏడో వార్డ్ సభ్యుడు సయ్యద్ పాషా , కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు సయ్యద్ హుస్సేన్, స్వామి సర్వేలు,ఆర్గనైజర్స్ ఉడుగు సందీప్, సయ్యద్ సాహెబ్ , మన్నె శశివర్ధన్ , గాదె సాయి వంశీ, నాగరాజు, మున్నా, సమీర్ , విగ్నేష్, నవీన్ , కిషోర్, శివ తదితరులు పాల్గొన్నారు.

## స్వామి వివేకానంద 164 వ జయంతి పురస్కరించుకుని ఘనంగా నేషనల్ యూత్ డే వేడుకలు....

### ప్రయత్నం చేసి ఓడిపో కానీ ప్రయత్నం చేయడంలో మాత్రం ఓడిపోకు....బీజేపీ

### శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్...

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : స్వామి వివేకానంద 164 వ జయంతి సందర్భంగా మదీనాగూడ మైత్రి నగర్ కమాన్ వద్ద గల స్వామి వివేకానంద విగ్రహానికి హాఫీజ్ పెట్ డివిజన్ అధ్యక్షులు జితేందర్ ,మియాపూర్ డివిజన్ అధ్యక్షుల ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్ గార్ల ఆధ్వర్యంలో పూలమాలలు వేసి శేరిలింగంపల్లి బీజేపీ నాయకులు కార్యకర్తలతో కలిసి నివాళు లర్పించిన బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. యువకులందరికి నేషనల్ యూత్ డే శుభాకాంక్షలు తెలిపారు, మన దేశానికి యువత అమూల్యమైన సంపద, దేశ అభివృద్ధి లో కీలక పాత్ర యువతదే అని అన్నారు,అతి చిన్న వయస్సులో 1893 లో స్వామి వివేకానంద పార్లమెంట్ ఆఫ్ వరల్డ్ రిలీజియన్స్ లో ప్రసంగించి మన దేశ సంస్కృతిని తత్వాన్ని ప్రవేశ పెట్టిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు, ఆయన మన ఉపదేశించిన వాఖ్యాలు కెరటం నాకు ఆదర్శం .. లేచి పడుతున్నందుకు కాదు పడినా కూడా లేస్తున్నందుకు, ప్రయత్నం చేసి ఓడిపో కానీ ప్రయత్నం చేయడంలో మాత్రం ఓడిపోకు, ఉక్కు సంకల్పం కలిగిన యువత, మందలో ఉండకు ..వందలో ఉండటానికి ప్రయత్నించు..ఇలాంటి గొప్ప సూక్తులు ఇప్పటికీ స్ఫూర్తి ని అందిస్తూనే ఉన్నాయన్నారు, మనమందరం ఆ యువ వయస్సు నుండి వచ్చిన వాళ్ళమే ప్రతి అడుగు ప్రణాళికాబద్ధంగా తెలివిగా ఉన్నత లక్ష్యాలను సాధించాలని కోరారు,ఈ వయస్సులో మనం



ప్రశ్నించే గుణం అమర్చుకోవాలని, దేశ సామాజిక సంస్కరణలు మరియు దేశ అభివృద్ధి యువత చేతుల్లో ఉందన్నారు, దేశంలోని యువత లేకుండా మనం మార్పులు, పురోగతి సాధించలేమని ,ఏ దేశమైనా అభివృద్ధి చెందాలంటే యువతరం భాగస్వామ్యం ఎంతో అవసరమన్నారు, ఒక గోల్ ను ఎంచుకుని ఏకాగ్రతతో దానిని సాధించేవరకు ప్రయత్నిస్తూనే ఉండాలన్నారు,ఈ కార్ర్యమంలో నాయకులు నాగేశ్వర్ గౌడ్, మహేష్ యాదవ్, మాణిక్ రావు, అజిత్,గణేష్ ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

# ముగ్గుల పోటీ కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ :

సంక్రాంతి సంబరాలలో భాగంగా శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ఆధ్వర్యంలో రాజీవ్ గృహకల్పలోని జిహెచ్ఎంసి మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ , రాష్ట్ర యువజన నాయకులు రాగం అనిరుధ్ యాదవ్ , రాగం జాగృతి యాదవ్ విచ్చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో స్థానిక మహిళలు చుట్టుపక్కన ప్రాంత మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఎంతో ఉత్సాహంతో రంగురంగుల ముగ్గులు వేసి సంక్రాంతి పండుగ వైభవాన్ని మరింత పెంచారు.ఈ సందర్భంగా ఆకర్షణీయంగా ముగ్గులు వేసిన మొదటి ముగ్గురు విజేతలు కృష్ణవేణి, మాధురి, పరమేశ్వరి లను కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ తరఫున నగదు బహుమతులు అందజేయడం జరిగింది. అలాగే పోటీలో పాల్గొన్న ప్రతి మహిళకు కన్సలేషన్ బహుమతులు ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ గారు మాట్లాడుతూ... సంక్రాంతి సంబరాలను ప్రజలతో కలిసి ఘనంగా నిర్వహించాలనే ఉద్దేశంతో ఈ ముగ్గుల పోటీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ముగ్గులు మన సంస్కృతికి మరియు కళాత్మకతకు ప్రతిరూపాలు ఇంటి ముందు ముగ్గు వేయడం లక్ష్మీదేవికి ఆహ్వానం పలకడమేనని మన నమ్మకం అని అన్నారు.మహిళలు తమలోని నైపుణ్యాన్ని ప్రదర్శించడానికి ముగ్గుల పోటీలు ఒక గొప్ప వేదిక చుక్కల ముగ్గులు గీత ముగ్గులు మరియు రంగురంగుల రంగవల్లులతో నేలంతా కళాఖండంగా మారుతుందన్నారు.కాలనీ వాసులందరూ కలిసి ఈ పోటీలలో పాల్గొనడం వల్ల సామాజిక సంబంధాలు బలపడతాయని అన్నారు.సాంప్రదాయాలు ఉట్టిపడేలా ఈ కార్యక్రమాన్ని



విజయవంతం చేసిన ప్రతి మహిళకు, కాలనీ సంక్షేమ సంఘం సభ్యులకు, కాలనీవాసులకు పోటీ నిర్వాహకులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు వీరేశం గౌడ్, వార్డు మెంబర్ శ్రీకళ వెంకటేశ్వర్లు, శారదా విద్యానికేతన్ ప్రిన్సిపల్ రోజీ, జడ్జెస్ తరుణం, సురేఖ, జబర్దస్త్ టీం వినోద్, సందయ్య నగర్ కాలనీ ప్రెసిడెంట్ బస్వరాజ్, మోహన్, సోనీ, శ్రేయ, తన్వి, స్వప్న మహిళా నాయకురాళ్లు చంద్రకళ, సౌజన్య, తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



## సీసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జనవరి 12 జగిత్యాల పట్టణ 25, 26, 11 వ వార్డులకు సంబంధించి జగిత్యాల పట్టణ ఎల్ ఎల్ గార్డెన్ నుండి ధన్వంతరి ఆలయం వరకు యూడిఎఫ్ఐసి ఒక కోటి రూపాయల నిధులతో సీసీ రోడ్డు పనులకు జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్ శంకుస్థాపన చేసారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ లు గిరి నాగభూషణం, అడువల జ్యోతి లక్ష్మణ్, మాజీ కౌన్సిలర్ లు ఆరుముల్ల నర్సమ్మ , షకీల్, కప్పల శ్రీకాంత్, పిట్ట ధర్మరాజు, నాయకులు అరుముల్ల పవన్, చిక్కుల భూమయ్య, వార్డు పట్టణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన జెపల్లి సర్పంచ్ - అమీనా అశోక్ రాథోడ్

కల్వకుర్తి, జనవరి 12 వార్త మిర్రర్ ప్రతినిధి:- కల్వకుర్తి నియోజకవర్గం చారకొండ మండలం జెపల్లి గ్రామంలో యువత క్రీడల వైపు మొగ్గు చూపాలనే ఉద్దేశంతో గ్రామ సర్పంచ్ అమీనా అశోక్ రాథోడ్ క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ..నిత్యజీవితంలో ఉద్యోగాలు, చదువులు అంటూ నిరంతరం పరుగులు తీస్తున్న యువత శారీరక ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ఆరోగ్యంగా ఉండాలంటే క్రీడలు ఎంతో అవసరమని, యువత క్రీడల ద్వారా శారీరకంగా, మానసికంగా బలంగా తయారవుతారని తెలిపారు.ఈ కార్యక్రమంలో దోస్తీ ఫౌండేషన్ చైర్మన్ వంకేశ్వరం రమేష్, మాజీ సర్పంచ్ రవీందర్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ మాధవ రెడ్డి, పార్టీ అధ్యక్షుడు సిరాజ్, వార్డు సభ్యులు బాషా, భాస్కర్, పాండు, కార్యదర్శి మల్లేష్, గ్రామ యువకులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## స్వామి వివేకానంద జయంతి సందర్భంగా కల్వకుర్తిలో ఘనంగా 'రన్ ఫర్ స్వదేశీ' ర్యాలీ

కల్వకుర్తి, జనవరి 12

వార్త మిర్రర్ ప్రతినిధి:- స్వామి వివేకానంద 163వ జయంతిని పురస్కరించుకొని కల్వకుర్తి పట్టణంలోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా 'రన్ ఫర్ స్వదేశీ' ర్యాలీ నిర్వహించారు. వందేమాతరం గీతానికి 150 సంవత్సరాలు పూర్తైన సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ప్రత్యేకంగా చేపట్టారు.కల్వకుర్తి బస్టాండ్ నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ మహబూబ్‌నగర్ చౌరస్తా, హైదరాబాద్ చౌరస్తా, శివాజీ చౌక్ మీదుగా తిరిగి బస్టాండ్ వరకు సుమారు రెండు కిలోమీటర్ల మేర కొనసాగింది. ర్యాలీ సందర్భంగా స్వామి వివేకానందుల జీవితం, యువతకు ఆయన ఇచ్చిన సందేశాలు, స్వదేశీ భావన ప్రాముఖ్యతను నిర్వాహకులు ప్రజలకు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానాచార్యులు సేవకుల రాజు, ఆచార్యులు, మాతాజీలు, సంఘ పరివార్ సభ్యులు, పూర్వ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఊర్కొండ మండల జేఏసీ ఆధ్వర్యంలో 3వ రోజు రిలే నిరాహార దీక్ష - జేఏసీ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి

కల్వకుర్తి జనవరి 12 వార్త మిర్రర్ ప్రతినిధి:ఊర్కొండ మండలాన్ని కల్వకుర్తి రెవెన్యూ డివిజన్‌లోనే కొనసాగించాలి,కల్వకుర్తి తాలూకాను నూతన జిల్లాగా ఏర్పాటు చేయాలని, మండలం పట్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి అసెంబ్లీలో చేసిన ప్రకటనను వెంటనే వెనక్కి తీసుకోవాలనే అనే మూడు ప్రధాన డిమాండ్లతో జేఏసీ గత మూడు రోజులుగా నిరంతరంగా రిలే నిరాహార దీక్షలు కొనసాగిస్తోంది.ఈ ఉద్యమంలో మండల ప్రజలందరూ ఐక్యంగా పాల్గొని విజయవంతం చేయాలని జేఏసీ పిలుపునిచ్చింది. ఈ రిలే నిరాహార దీక్షలు వాగుల్ దాస్ నిరంజన్ గౌడ్ (జిల్లా ఓబీసీ అధ్యక్షులు) ఆధ్వర్యంలో కొనసాగుతున్నాయి. మూడవ రోజు రిలే నిరాహార దీక్షల సందర్భంగా స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలను దీక్షా శిబిరంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు రాజకీయ పార్టీ నాయకులు, కుల సంఘాల నాయకులు మాట్లాడుతూ..ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొమ్ము రాజయ్య,కల్వకుర్తి తాలూకా జేఏసీ చైర్మన్ కానుగుల జంగయ్య,బీజేపీ సీనియర్ నాయకులు తాడెం చిన్న, బోల్గం నరేందర్ గౌడ్,కొమ్మ గొని నాగరాజు గౌడ్,మైసయ్య, శివ (ఉప సర్పంచ్) డాన్ శివ,రాజునారం రెడ్డి, పాల్గొన్నారు.

# అల్లీపూర్ లో మెగా ఉచిత వైద్య శిబిరం విజయవంతం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జనవరి 12

జగిత్యాల పట్టణానికి చెందిన శ్రీ తేజ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ డాక్టర్ వేణు కుమార్ కడార్ల ఎంబీబీఎస్, డి ఎన్ బి,ఆర్థోపెడిక్, అల్లీపూర్ 6 వార్డ్ మెంబర్ అనుమల్ల రాజకుమార్ ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామపంచాయతీలో ఆదివారం రోజున ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కడార్ల వేణు కుమార్ మాట్లాడుతూ మా హాస్పిటల్ లో నిరుపేదలకు ఫీజులో ప్రత్యేక రాయితీ ఉంటుందని తెలిపారు. పేషెంట్లు ఎవరు కూడా సొంత వైద్యం చేసుకోకూడదని ఆర్థిక స్తోమత లేని పూర్తి నిరుపేదలకు వారికి ఉచిత వైద్యం అందిస్తామని అన్నారు. మోకాలి నొప్పులు నడుము, మెడ నొప్పులు , మోకాలి అరుగుదల మొదలగు సమస్యలతో బాధపడుతున్న వారికి దాదాపు 150 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందుల పంపిణీ చేశారు. ఆస్పత్రి యాజమాన్యం అభినవ్ చారి మాట్లాడుతూ అల్లిపూర్ గ్రామస్తులకు ఎల్లవేళలా ఓపి ఫీజు లేకుండానే ఉచిత కన్సల్టేషన్ అందిస్తామని అన్నారు. ఈ వైద్య శిబిరానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా మా ఆస్పత్రి తరపున కృతజ్ఞతలు తెలిపారు. అల్లీపూర్ లో పేదలకు ఉచితంగా వైద్య శిబిరం ఏర్పాటు చేసినందుకు వైద్యులకు, యాజమాన్యానికి గ్రామ ప్రజల తరుపున సర్పంచ్ ఎంబారి గౌతమి వెంకటేష్, 8వ వార్డు సభ్యుడు అనుమల్ల రాజకుమార్ ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎంబారి గౌతమి వెంకటేష్, 8వ వార్డు




సభ్యుడు అనుమల్ల రాజకుమార్, వార్త మిర్రర్ రిపోర్టర్ తిరుమల శంకర్, ఓరుగంటి బీమారాజం, స్థానిక గ్రామీణ వైద్యులు పొట్టవత్తిని నాగభూషణం, చెలివేరి మహేష్ కారోబార్ రాజేందర్ స్థానిక నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## తెలంగాణ కురుమ యువ చైతన్య సమితి ఆధ్వర్యంలో నూతన ప్రజాప్రతినిధులకు ఘన సన్మానం

**మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ చేతుల మీదుగా జ్ఞాపికను అందుకున్న-- తాజ్ పూర్ సర్పంచ్ ర్యాకల సంతోష- శ్రీనివాస్**

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

హైదరాబాద్ బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ కురుమ యువ చైతన్య సమితి ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన కురుమ సర్పంచ్, ఉప సర్పంచ్ ల సన్మాన కార్యక్రమంలో తాజ్ పూర్ గ్రామ సర్పంచ్ ర్యాకల సంతోష- శ్రీనివాస్ ను ఘనంగా సన్మానించి, జ్ఞాపికను అందించిన హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్, ఈ కార్యక్రమంలో కురుమ యువ చైతన్య జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్మన్ తుల ఉమరని, తెలంగాణ గురుమ యువ చైతన్య సమితి నాయకులు, జిల్లా కురుమ యువ చైతన్య జిల్లా నాయకులు పాల్గొన్నారు



# ఇటిక్యాల లో ఆయిల్ పామ్ మెగా ప్లాంటేషన్

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జనవరి 12జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని ఇటిక్యాల్ గ్రామం నందు ఉద్యాన, వ్యవసాయ, లోహియా ఎడిబుల్ ఆయిల్స్ కంపెనీ ఆధ్వర్యలో సోమవారం రోజున ఆయిల్ పామ్ మెగా ప్లాంటేషన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రైతు శ్రీ గడ్డం సంజీవరెడ్డి వ్యవసాయ క్షేత్రంలో 3 ఎకరాలలో ఆయిల్ పామ్ మొక్కలను నాటడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఉద్యాన అధికారి గడ్డం శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ ఆయిల్ పామ్ మొక్క నాటిన 3 సంవత్సరాలనుండి దిగుబడి ప్రారంభమై 30 సంవత్సరాల వరకు కొనసాగునని తెలిపారు. మొక్కలను 90% సబ్సిడీ పై 20 రూ./- లకే ఇస్తున్నామని, డ్రిప్ పై 80%-100% సబ్సిడీ అందిస్తున్నామని, ప్రతి ఎకరానికి 4200/- సంవత్సరానికి చొప్పున 4 సంవత్సరాల వరకు నిర్వహణ ఖర్చులు చెల్లిస్తున్నామని, జిల్లాలో ఇప్పటివరకు 5000 ఎకరాలలో ఆయిల్ పామ్ తోటలు ఉన్నాయని, వరి పంటతో పోలిస్తే అకాల వర్షాలు, వడగళ్ళ వానలవల్ల నష్టం ఉండదని, కోతుల బెడద ఉండదని,1993 ఆయిల్ పామ్ చట్టం ప్రకారం గెలలను ప్రభుత్వం నిర్ధారించిన రేట్ కు కంపెనీ కొనుగోలు చేస్తుందని, ప్రస్తుతం టన్ను ధర రూ. 19900/- ఉందని తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా ఉద్యాన అధికారి గడ్డం శ్యామ్ ప్రసాద్, నియోజకవర్గ ఉద్యాన అధికారి కె. స్వాతి, వ్యవసాయ అధికారి ముక్తీశ్వర్, వ్యసాయ విస్తరణ అధికారి కె. మత్తయ్య, ఉద్యాన విస్తరణ అధికారి రాజేష్, లోహియా కంపెనీ ప్రతినిధులు విజయ్ భరత్, రాజేష్, సిగ్నెట్ డ్రిప్ కంపెనీ సిబ్బంది గణేష్, రైతులు పాల్గొన్నారు.



# కల్వకుర్తి జిల్లా కోసం రాజకీయ త్యాగం

**- మున్సిపల్ ఎన్నికల్లో పోటీకి దూరం**

**- మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి డిమాండ్**

కల్వకుర్తి జనవరి 12 వార్త మిర్రర్ ప్రతినిధి:- పూర్వపు కల్వకుర్తి సమితి,ఆమనగల్లు సమితి,వెల్దండ,మాడుగుల,కడ్తాల్,తలకొండపల్లి,కేశంపేట,మిడ్జిలు, ఊర్కొండపేట, వంగూరు, చారకొండ,డిండి, కొత్తగాఇర్విన్,గట్టిప్పల్లపల్లి,రఘుపతిపేట,వెల్జాల,ముద్విన్ ను ,మండలలుగా ఏర్పాటు చేసి,అచ్చంపేట నియోజకవర్గాన్ని కలుపుతూ,కల్వకుర్తి జిల్లాను ఏర్పాటు చేయాలని బిజెపి నేత మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి డిమాండ్ చేశారు.కల్వకుర్తి పట్టణం బిజెపి కార్యాలయంలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. ఈ ప్రాంత వాసి ఎనుమల రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నందున కల్వకుర్తి ప్రాంత ప్రజల చిరకాల కోరిక అయినటువంటి కల్వకుర్తి జిల్లాను దివంగత ఉత్తమ పార్లమెంటేరియన్ సూదిని జైపాల్ రెడ్డి లేదా పుట్టపాగ మహేంద్ర నాథ్ పేర్లతో జిల్లాను ఏర్పాటు చేయాలని జిల్లాగా ఏర్పడితే కల్వకుర్తికి మెడికల్ కళాశాల వస్తుందని ఆ కళాశాలకు దివంగత ఎడ్మ కిష్టారెడ్డి పేరు పెట్టాలని, రేవంత్ రెడ్డి రాజకీయ గురువు గోపాల్ రెడ్డి పేరుతో మెమోరియల్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ఆమనగల్లుకు ఆర్డీవో కార్యాలయం,రిజిస్ట్రేషన్ కార్యాలయం ఏర్పాటు చేసి, ఆర్డీవో కల్వకుర్తికి కలపాలని సూచించారు. ఈ నెల జనవరి 16న దివంగత సూదిని జైపాల్ రెడ్డి జయంతి సందర్భంగా కల్వకుర్తి జిల్లాను ప్రకటించాలని సంక్రాంతి పండుగకు ఈ ప్రాంత ప్రజలకు జిల్లాను బహుమతిగా అందించాలని, దానికి రిటర్న్ గిఫ్ట్ గా బిజెపి పార్టీ తరఫున కల్వకుర్తి ఆమనగల్లు మున్సిపాలిటీల నుండి రాబోయే స్థానిక మున్సిపాలిటీ ఎలక్షన్లలో పోటీ నుంచి స్వచ్ఛందంగా తప్పుకుంటామని రెండు మున్సిపాలిటీలలో మీ పార్టీ జెండా ఎగిరేసుకోవాలని బిజెపి పార్టీకి రాజకీయం కంటే ఈప్రాంత అభివృద్ధి ముఖ్యమని సంచలన నిర్ణయం తీసుకున్నారు.స్వామి




వివేకానంద 163వ జయంతి సందర్భంగా బిజెపి నాయకులతో కలిసి ఆచారి నివాళులు అర్పించారు, పలు పత్రికల క్యాలెండర్ ఆవిష్కరించారు,ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, అసెంబ్లీ కన్వీనర్ యేన్నం శేఖర్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మొగిలి దుర్గాప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి గోరటి నరసింహ, జిల్లా ఉపాధ్యక్షులు బోడ నరసింహ, జిల్లా కార్యదర్శి రాంభూపాల్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు గన్నోజు బాబిదేవ్, సీనియర్ నాయకులు సూర్యకృష్ణ గౌడ్,నరేడ్ల శేఖర్ రెడ్డి, పాలకూర్ల రవి గౌడ్, బాలస్వామి,పెద్దారి విజయ్, అభిలాష్ రెడ్డి,వాగుల్ దాస్ నరేష్ గౌడ్, పట్టణ ఉపాధ్యక్షులు కొల్లూరు శ్రీధర్,అభి గౌడ్, పట్టణ ప్రధాన కార్యదర్శి నాప శివ, కార్యదర్శి వెంకటేష్ యాదవ్,కోశాధికారి లక్ష్మీనరసింహ, కాళిదాస్ చారి,పుట్ట చంద్రశేఖర్, దామర్ల శేఖర్,దేరంగుల శివ,దేవర్ల మహేష్, తోడేటి అరవింద్ రెడ్డి, మాకం శ్రీనివాసులు, కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

**రజకులు ఆర్థికంగా రాజకీయంగా ఎదిగేందుకు కృషి చేయాలి --**

**- సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి- లింగస్వామి**

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

తెలంగాణ రజక వృత్తిదారుల మండల కన్వీనర్ రాచకొండ రమేష్ బాబు ఆధ్వర్యంలో తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం నూతన క్యాలెండర్ (2026)ఆవిష్కరణ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నారాయణపురం సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి - లింగస్వామి హాజరై వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణలో బీసీ సామాజిక వర్గ కులాల్లో ఎక్కువగా అంచి వేయబడిన కులం రజక కులమని అన్నారు, శ్రమ దోపిడీకి గురై సమాజంలో చిన్నచూపు చూపడ్డారు ప్రస్తుతం మారుతున్న కాలానికి అనుగుణంగా రజకులు కూడా ఆర్థికంగా రాజకీయంగా ఎదిగేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనేక అవకాశాలను కల్పిస్తుందని పోరాడి సాధించుకున్న స్వరాష్ట్రంలో ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి రజకులకు అభివృద్ధి కోసం కృషి చేస్తుందని అన్నారు,

ఈ కార్యక్రమంలో సర్వేలు సర్పంచ్ చిలక రాజు చందనరాజు, వాయిలపల్లి సర్పంచ్ ఐతరాజు సరళ చంద్రయ్య మరియు మాజీ ఎంపీపీ గుత్తా ఉమాదేవి ప్రేమ్ చందర్ రెడ్డి వారి చేతుల మీదుగా ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యాయులు మందుగుల బాలకృష్ణ,మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ, శ్రీ వెంకటేశ్వర రజక సహకార సంఘం అధ్యక్షులు ఉప్పల వెంకటేష్, వార్డ్ మెంబర్ బల్గూరి శివ, చెల్మ ముత్యాలమ్మ దేవాలయ కార్యదర్శి పున్నం యాదగిరి, రజక సంఘం నాయకులు ఏపూరి గోపాలు,బాతరాజు



సాయిలు,రాచకొండ జంగయ్య రాచకొండ స్వామి, రాచకొండ లింగస్వామి , మైనార్టీ నాయకులు ఎండి రహీం షరీఫ్ మరియు చిలువేరు అంజయ్య,బద్దుల మురళి,భానువోతు కిరణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వంతో కలిసి పనిచేస్తున్నా, తాను మద్దతు ఇచ్చిన అభ్యర్థులను గెలిపించాలి

### రాయికల్ మీడియా సమావేశంలో జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జనవరి 11జగిత్యాల జిల్లా రాయికల్ పురపాలక సంఘం అభివృద్ధికి రేవంత్ రెడ్డి తో కలిసి పని చేస్తా. రేవంత్ రెడ్డి ప్రభుత్వం లో గతంలో పని చేసిన కాంట్రాక్టర్ లకు 3 కోట్ల బిల్లులు కాంట్రాక్టర్ లకు చెల్లింపు చేయడం జరిగింది. నేడు పనులు జరుగుతున్నాయి. అగ్రిమెంట్ అయిపోయిన కాంట్రాక్ట్ లు ఈఓటి కింద అగ్రిమెంట్ పొడిగించి 4 కోట్ల పనులు రాయికల్ పట్టణం లో చేయటం జరిగింది..నిన్న 82 లక్షలతో నూతన పనులకు కలెక్టర్ ద్వారా అనుమతులు రావడం...రేవంత్ రెడ్డి హయంలో 1 కోటి తో మున్సిపల్ పార్కు అభివృద్ధి చేస్తున్నాం. 20 లక్షల తో డివైడర్ పనులు, 15 కోట్ల రాయికల్ పట్టణ అభివృద్ధి కి నిధులు మంజూరు అయ్యాయి.15 కోట్ల లో 3.15 కోట్ల సీసీ రోడ్లు డ్రైనేజీ లు పనులు..పట్టణం లో జంక్షన్ ల అభివృద్ధి కి 1 కోటి కేటాయింపు, 5 కోట్ల నిధులు స్టార్మ్ వాటర్ డ్రైనేజీ కి 4 చోట్ల పెద్ద డ్రైనేజీలకి కేటాయింపు చేయటం జరిగింది. వర్షాకాలం లో వరద నీటికి శాశ్వత పరిష్కారం దిశగా ఆలోచన చేయటం జరిగింది. 15 కోట్ల తో రాయికల్ అభివృద్ధి చేస్తాం. పార్కు ఓపెన్ జిమ్ ల కోసం 50 లక్షలు కేటాయింపు చేయటం జరిగింది. సీసీ డ్రైన్ కల్వర్టు 3 కోట్ల రూపాయలు, గ్రేవియార్డ్ అభివృద్ధి కోసం 50 లక్షలు. 1 కోటి రూపాయలు రాయికల్ రామాజీ పెట్ వీధి దీపాలు లైట్ కోసం..9 ప్యాకేజీ 15 కోట్ల ఆన్లైన్ టెండర్ లు కూడా అతి త్వరలో నిర్వహిస్తాం అన్నారు. నన్ను గెలిపించిన ప్రజలకు అభివృద్ధి చేసి చూపిస్తా..డి 52 లో తుమ్ పెట్టి పెద్ద చెరువులో వేసవి లో జలకళ సంతరించేలా చేయటం జరిగింది. మున్సిపల్ శాఖ మంత్రి ముఖ్యమంత్రి కావడం తో రాయికల్ జగిత్యాల మున్సిపాలిటీ ల అభివృద్ధి సాధ్యం అవుతుంది. ముఖ్యమంత్రి కి అనుకూలంగా మద్దతుగా పని చేస్తున్నానని అన్నారు. 2025 జూలై నుండి అన్ని వార్డులలో 6 కోట్ల 42 లక్షలు పనులు జరిగాయని, రాబోయే రోజుల్లో 15 కోట్ల తో మరింత అభివృద్ధి సాధ్యం అన్నారు. నేను ఎమ్మెల్యే గా రాయికల్ పట్టణం లో 27 కోట్ల పనులు పూర్తయ్యి పురోగతి లో ఉన్నాయి. స్థానిక



నాయకులకు గతంలో నుండి కాంగ్రెస్ పార్టీ తో పని చేసిన అనుబంధం ఉంది అని, ప్రభుత్వం బలోపేతం అయితేనే పార్టీ బలంగా ఉంటుంది...బిఅర్ఎస్ హయంలో అన్ని పార్టీల నుండి గెలిచిన వాళ్ళను పార్టీ లోకి తీసుకొని మంత్రి పదవులు కూడా ఇచ్చారు...ప్రభుత్వంతో కలిసి పనిచేస్తున్నా అని తాను మద్దతు ఇచ్చిన అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను మీడియా ముఖంగా కోరారు. ప్రభుత్వం తో కలిసి పని చేయటానికి యువత, సీనియర్ నాయకులు ముందుకు రావాలి అని, అన్ని వేళలా అందుబాటులో ఉండి సేవా చేస్తా అన్నారు ఎమ్మెల్యే. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నాయకులు మోర హనుమండ్లు, గండ్ర రమాదేవి అచ్యుత రావు, ఏనుగు మల్లారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు రవీందర్ రావు, కోల శ్రీనివాస్, మ్యకల కాంత రావు, సింగని రమేష్, మోర రామ్మూర్తి, మహేంద్ర బాబు, ఆడిపూ లక్ష్మీ నారాయణ, రాజేష్, చంద్ర, తేజ పటేల్, శివ, సంజీవ్ రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

# బహుజనుల రాజ్యాధికారమే లక్ష్యంగా ఉద్యమిస్తాం

### బీసీ సంక్షేమ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ల ఆవిష్కరణ

### బీసీ జేఏసీ పట్టణ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు ముదిరాజ్

మిర్యాలగూడ జనవరి 11:-( వార్త మిర్రర్) బహుజనుల రాజ్యాధికారమే లక్ష్యంగా బీసీలంతా ఉద్యమించాల్సిన సమయం వచ్చిందని బీసీ జేఏసీ పట్టణ అధ్యక్షుడు బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్ అన్నారు. ఆదివారం బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ రూపొందించిన బీసీ సంక్షేమ సంఘం నూతన క్యాలెండర్ ను మిర్యాలగూడ పట్టణంలోని స్థానిక అమరవీరుల స్థూపం వద్ద ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ కొత్త సంవత్సరంలో కొత్త అవకాశాలు సరికొత్త ఆనందాలు మీ జీవితాన్ని నింపాలని ప్రతి రోజు సంతోషంగా నవ్వులతో గడవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీలు రాజకీయంగా ఆర్థికంగా ఎంతో వెనుకబడి ఉన్నారని అన్ని రాజకీయ పార్టీలు కూడా బీసీలను వాడుకుని వదిలేస్తున్నాయన్నారు. బీసీలకు విద్యా ఉద్యోగ ఆర్థిక సామాజిక రాజకీయ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లు సాధించే దిశగా పెద్ద ఎత్తున ఉద్యమిస్తామన్నారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు యర్రబెల్లి దుర్గయ్య రజక బీసీ యువజన సంఘం పట్టణ కార్యదర్శి దోనేటి శేఖర్ ముదిరాజ్ బీసీ యువజన నాయకులు ఎస్పీ నాయుడు బాసాని లక్ష్మణ్ వెంకటేష్ శరన్ తేజ లక్ష్మణ్ నాయక్ స్వేరోస్ స్టేట్ కన్వీనర్ క్రాంతి సునీల్ కృష్ణకుమార్ కిరణ్ రవి వెంకట్ రాము మహేష్ సైదులు శ్రీనివాస్ సంతోష్ కుమార్ జస్వంత్ ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ రూపొందించిన బీసీ సంక్షేమ సంఘం నూతన క్యాలెండర్ ను మిర్యాలగూడ పట్టణంలోని స్థానిక అమరవీరుల స్థూపం వద్ద ఆవిష్కరణలో మాట్లాడుతూ కొత్త సంవత్సరంలో కొత్త అవకాశాలు సరికొత్త ఆనందాలు మీ జీవితాన్ని నింపాలని ప్రతి రోజు



సంతోషంగా నవ్వులతో గడవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానన్నారు. జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీలు రాజకీయంగా ఆర్థికంగా ఎంతో వెనుకబడి ఉన్నారని అన్ని రాజకీయ పార్టీలు బీసీలను వాడుకుని వదిలేస్తున్నాయన్నారు. బీసీలకు విద్యా ఉద్యోగ ఆర్థిక సామజిక రాజకీయ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లు సాధించే దిశగా పెద్ద ఎత్తున ఉద్యమిస్తామన్నారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు యర్రబెల్లి దుర్గయ్య, రజక బీసీ యువజన సంఘం పట్టణ కార్యదర్శి దోనేటి శేఖర్ ముదిరాజ్, బీసీ యువజన నాయకులు ఎస్పీ నాయుడు, బాసాని లక్ష్మణ్, వెంకటేష్, శరన్ తేజ, లక్ష్మణ్ నాయక్, స్వేరోస్ స్టేట్ కన్వీనర్ క్రాంతి, సునీల్, కృష్ణకుమార్, కిరణ్, రవి, వెంకట్, రాము, మహేష్, సైదులు, శ్రీనివాస్, సంతోష్ కుమార్, జస్వంత్, ఈశ్వర్ పాల్గొన్నారు.

# వడ్డె ఓబన్న చరిత్రను పాఠ్యపుస్తకాల్లో చేర్చాలి .....

### ఓయూలో ఘనంగా ఓబన్న జయంతి వేడుకలు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ జనవరి 11...భారత స్వాతంత్ర్య తొలి సమరయోధుడు వడ్డె ఓబన్న చరిత్రను భావితరాలకు అందించేందుకు పాఠ్యపుస్తకాల్లో ముద్రించే దిశగా ఇటు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని ఏఐఓబిసిఎస్ఏ నేషనల్ ప్రెసిడెంట్ కిరణ్ కుమార్, బీసీ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు కొమ్మనబోయిన సైదులు అన్నారు. ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజీ ఆవరణలో ఆదివారం ఎంబీసీ స్టూడెంట్ ఫోరం కోఆర్డినేటర్ ఏరుగుదిండ్ల అశ్విన్ ఆధ్వర్యంలో ఓబన్న జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఓబన్న చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. స్వాతంత్ర్య పోరాటంలో ఓబన్న ప్రదర్శించిన ధైర్య సాహసాలను స్మరించుకున్నారు. కిరణ్ కుమార్, సైదులు మాట్లాడుతూ..ఏదైనా ఒక యూనివర్సిటీకి ఓబన్న పేరును పెట్టాలన్నారు. మాతృ భూమి విముక్తి కోసం పోరాడిన ఓబన్న చరిత్ర కప్పిపెట్టబడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన చరిత్రను వెలుగులోకి తీసుకురావడానికి వర్సిటీల్లో పరిశోధక కేంద్రాలను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర రాజధాని కేంద్రాల్లో వడ్డెర సంక్షేమ భవనం నిర్మించాలన్నారు. వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటుతో పాటు కార్పొరేషన్ పదవుల



కేటాయింపుల్లో వడ్డెర సామాజికవర్గానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఓబిసి ఎ ఎస్ ఎ రాష్ట్ర అధ్యక్షులు శివ ముదిరాజ్, జాతీయ బిసి విద్యార్థి సంఘం కన్వీనర్ లింగం యాదవ్,జాతీయ విద్యార్థి సమైక్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చేరాల వంశీ, బీసీ విద్యార్థి జేఏసీ రాష్ట్ర కార్యదర్శి శివ యాదవ్, ఏఐఓబిసిఎస్ఏ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రశాంత్, మహేష్, ఓయూ పూర్వ వడ్డెర సంఘం నాయకులు లోకేష్ ఉర్సు తదితరులు పాల్గొన్నారు

# ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కొమిరిశెట్టి ఫౌండేషన్ ల ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు..

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ :మన సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకలే పండుగలు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ మరియు కొమిరిశెట్టి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి జంట సర్కిళ్ల పరిధిలో గల 35 కాలనీలలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరుగుతుంది. ప్రతి కాలనీలో పోటీలలో గెలుపొందిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ , 5 ప్రోత్సాహక బహుమతులు అందజేయడం జరుగుతుంది. దీనిలో భాగంగా ఆదివారం ఆదర్శ్ నగర్ కాలనీ రోడ్డు నెంబరు 2లో , బాలాజీ నగర్ శారదా హైస్కూల్ దగ్గర మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. విజేతలకు బహుమతి ప్రదానం చేసిన అనంతరం కొమిరిశెట్టి ఫౌండేషన్ అధ్యక్షులు కొమిరిశెట్టి సాయిబాబా మరియు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవులు మాట్లాడుతూ పరిశుభ్రత, ఆరోగ్యం, అలంకరణల మేళవింపే ముగ్గులు" అని అన్నారు. ఈ పోటీల వలన మహిళలలో ఉన్న సృజనాత్మక శక్తి వెలికి రావడానికి అవకాశం ఉంటుంది. పట్టణీకరణ నేపథ్యంలో అపార్టుమెంట్ల సంస్కృతి పెరిగిన తరువాత భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు నానాటికి కనుమరుగవుతున్నాయి. నేటి యువతరం కూడా మన ప్రాచీన సంస్కృతి, సంప్రదాయాలు కొనసాగించేందుకై ఈ పోటీలు నిర్వహిస్తున్నాము అని అన్నారు. ఈ ముగ్గుల వలన పరిసరాలు పరిశుభ్రతగా ఉంటాయి. గోమయంతో కళ్ళాపి జల్లి బియ్యపుపిండితో ముగ్గులు వేయడం వలన బియ్యపు పిండి తినడానికి చీమలు చేరతాయి. ఆ విధంగా చీమలు క్రిమి కీటకాదులు ఇంటిలోనికి రాకుండా అడ్డుకుంటాయి. ఈ ముగ్గులు వేసే ప్రక్రియలో మహిళలు అనేక శరీరక భంగిమలలో పనిచేయవలసి ఉంటుంది. ఈ వ్యాయామ



ప్రక్రియ వలన మహిళలలో అనేక గర్భకోశవ్యాధులు రాకుండా ఉండేందుకు అవకాశం ఉందని వైద్యులు తెలిపారు. కావున ప్రతి మహిళ కూడా ప్రత్యేకించి ఈ ధనుర్మాసం మొత్తం నెలరోజులు అత్యంత ఉత్సాహంగా వేకువ ఝామున లేచి ముగ్గులు వేయడం ప్రారంభిస్తారు" అని అన్నారు. ఈ పోటీలలో 25 o 25 మంది మహిళలు పాల్గొన్నారు. విజయలక్ష్మి కస్తూరి విజేతలను ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక మహిళా నాయకురాళ్ళు రాణి, వరలక్ష్మి , ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు శివరామకృష్ణ, అమ్మయ్య చౌదరి, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# లాలాపేట్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ జనవరి 11...లాలాపేట్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో లాలాపేట్‌లోని తక్షశిల స్కూల్ ప్రాంగణంలో ఆదివారం ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించారు.ఈ పోటీల్లో పాల్గొన్న మహిళలు అందరూ ఎంతో నైపుణ్యంతో, ఆకర్షణీయంగా ముగ్గులు వేశారని సంఘ సభ్యులు, ప్రతినిధులు ప్రశంసించారు. ప్రతి ముగ్గు తెలుగు సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచిందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షుడు నేతి రాముల గుప్తా, అధ్యక్షుడు మడి పడగ శ్రీనివాస్ గుప్తా, మహిళా విభాగం నాయకులు పాల్గొని, ఉత్తమ ముగ్గులు వేసిన మహిళలకు మొదటి నుంచి ఐదు బహుమతులు అందజేశారు. అలాగే మిగతా పాల్గొన్న వారికి కన్సోలేషన్ బహుమతులు అందించి ప్రోత్సహించారు. ఈ కార్యక్రమానికి మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ముగ్గుల పోటీలను విజయవంతం చేశారు.



# ఆర్టీసీ బస్సు చార్జీలు పెంచి ప్రయాణికులను దోచుకోవడం బాధాకరంలిబిసి సంక్షేమ సంఘం నేత లింగం గౌడ్

మిర్యాలగూడ, జనవరి 11:-( వార్త మిర్రర్) పండగలు ఏదైనా ఆర్టీసీ వారు ప్రయాణికులను భారీ గా బస్సు దోచుకోవడం అనేది బాధాకరమని బిసి జేఏసీ రాష్ట్ర కన్వీనర్ లింగం గౌడ్ అన్నారు. ప్రతిరోజు హైదరాబాద్ నుండి మిర్యాలగూడకు బస్సు చార్జీ 330 రూపాయలు ఉండేదని ఇప్పుడు ఏకంగా 120 రూపాయలు పెంచి 450 చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్టీసీ చార్జీలు పెంచమని చెప్పిన ప్రభుత్వం సంక్రాంతి సందర్భంగా ఇంత పెద్ద ఎత్తున చార్జీలు పెంచి ప్రయాణికులను ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు






# బాలాపూర్ డివిజన్ లో వడ్డే ఓబన్న 209 వ జయంతి వేడుకలు

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 11 : మహేశ్వరం నియోజకవర్గంలోని జీహెచ్ఎంసీ పరిధిలోని బాలాపూర్ డివిజన్ లో వడ్డెర సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వడ్డే ఓబన్న 209 వ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ వైస్ చైర్మన్ చిగిరింత నరసింహారెడ్డి ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ వంగేటి ప్రభాకర్ రెడ్డి, నాయకులు బాలింగని జంగయ్య, తూళ్ళ నరహరి, నీరుడు శ్రీరాములు, గండికోట యాదయ్య, వరికుప్పల నర్సింహా, వరికుప్పల నాగులు, శ్రీను, శివ కుమార్, గుర్రం నరసింహ, శ్రీనివాస్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# బిజెపి ఆధ్వర్యంలో పలు ఆలయాలలో అభిషేకములు, హోమకార్యక్రమాల నిర్వహణ..

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : సోమనాథ్ ఆలయం పై1025 లో గజిని మహమ్మద్ దాడి చేసి ఈరోజు నాటికి 1000 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా జాతీయ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు అలాగే1951 లో పునర్నిర్మాణ జరిగి 75 పూర్తయిన సందర్భంగా మియాపూర్ డివిజన్ పరిధిలోని డివిజన్ అధ్యక్షుడు ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో మియాపూర్ డివిజన్లోని ఐదు దేవాలయాలలో అభిషేకం, హోమం లను నిర్వహించడం జరిగింది అదేవిధంగా అన్నప్రసాద వితరణ చేయడం కూడా జరిగింది. మియాపూర్ విలేజి శివాలయంలో జిల్లా ఓబీసీ అధ్యక్షులు రాచమల్ల నాగేశ్వర్ గౌడ్ మక్త మహబూబ్ పేట విలేజ్ గుండె గణేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో లక్ష్మీ నగర్, ఓంకార్ నగర్ లలో పారనంది నాగులు ఆధ్వర్యంలో న్యూ కాలనీ మియాపూర్ శివాలయంలో పత్తి బసవ శివ ఆధ్వర్యంలో అలాగే నడిగడ్డ తండ మియాపూర్ రత్నకుమార్ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు మనోహర్, రవిగౌడ్, శ్రీను రవీందర్ నాయక్, సిద్ధూ, శ్రీధర్, రాము, రవీందర్, వెంకట్ మొదలగు వారు పాల్గొనడం జరిగింది



# వెంకటేష్ గురు స్వామి కుటుంబం మొత్తం 30 ఏళ్లుగా మాలధారణ

సికింద్రాబాద్, వార్త మిర్రర్ జనవరి 11 : సికింద్రాబాద్ నియోజకవర్గంలాలాపేట్ ఇందిరానగర్ కు చెందిన కుటుంబం గత 30 సంవత్సరాలుగా అయ్యప్ప మాల ధరించి అయ్యప్ప స్వామినీ దర్శించుకుంటున్నారు. సందర్భంగా వెంకటేష్ గురు స్వామి మాట్లాడుతూ ఆరు మంది తమ కుటుంబ సభ్యులం ప్రతి సంవత్సరం అయ్యప్ప స్వామి మాల వేస్తున్నామని పేర్కొన్నారు. అయ్యప్ప స్వామి దయ వల్ల తామందరం సంతోషంగా ఉన్నామని పేర్కొన్నారు. ఈ సంవత్సరం కూడా 18సార్లు అయ్యప్ప మాల వేసిన సిద్దు గురుస్వామి, 15 సంవత్సరాలుగా అంజమ్మ, లల్లు, ప్రభాకర్, నిఖిల్ లు అయ్యప్ప మాల ధరించి లాలాపేట్ నుండి అయ్యప్ప స్వామి దేవాలయంలో ఇరుముడి కట్టుకొని శబరి యాత్రకు బయలుదేరారు.



# కాస్మోపాలిటన్ కాలనీలో మెగా ముగ్గుల పోటీలు

### ముగ్గుల పోటీలను ప్రారంభించిన బి.ఆర్.ఎస్ నేత జగదీష్ యాదవ్, కాలనీ అధ్యక్షులు రుద్ర లక్ష్మీనరసింహ

ఎల్బీనగర్ 11 జనవరిసంక్రాంతి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని మనసురాబాద్ డివిజన్ పరిధిలోని కాస్మోపాలిటన్ కాలనీలో మెగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీలకు ముఖ్య అతిథులుగా హాజరైన మన్సురాబాద్ డివిజన్ బి ఆర్ ఎస్ మాజీ అధ్యక్షుడు పోచబోయిన జగదీష్ యాదవ్ , కాలనీ అధ్యక్షులు రుద్ర లక్ష్మీ నర్సింహాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ముగ్గుల పోటీలలో విజేతలుగా నిలిచిన మహిళలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమములో సుధాకర్ రెడ్డి, రమేష్ యాదవ్, ప్రవీణ్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, భాస్కర్, వెంకటేశ్వర్లు, శ్రీకర్, నగేష్ యాదవ్, వెంకట్ నాంపల్లి, గణేష్ యాదవ్, చిన్న, బలరాం, కాలనీ వాసులు, మహిళాలు పాల్గొన్నారు.